విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 20, మే - 2024 4 పేజీలు



లారీని ఢీ కొన్న బస్సు.. ఇరువురి మృతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగు పెట్రోల్ బంక్ వద్ద లారీని ఢీ కొన్న బస్సు,ప్రకాశం జిల్లా కు చెందిన మరియమ్మ,డేవిడ్ అనే ఇద్దరు ప్రయాణికులు మృతి, పలువురికి గాయాలు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగు పెట్రోల్ బంక్ వద్ద అర్ధరాత్రిరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పంచరై ఆగి ఉన్న లారీని కనిగిరి నుండి నెల్లూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుకవైపున ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పది మందికి గాయాలు కాగా ఇద్దరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ప్రమాద సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన వారిలో ప్రకాశం జిల్లా గన్నవరం కి చెందిన మరియమ్మ (46),కంకణం పాడుకు చెందిన వేమవరపు డేవిడ్ (50)గా గుర్తింపు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు :ఏవిఆర్ మూర్తి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని శ్రీవారి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఏవిఆర్ మూర్తి పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయ శాఖలో నాలుగు రోజులు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. గ్రంథపాటకురాలు పి నాగరాజని అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏవిఆర్ మూర్తి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయాలకు వచ్చి లేదా ఇంటి దగ్గర పుస్తక పఠనం చేయాలని అన్నారు. పుస్తక పఠనం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ ఎక్కువ సమయం చూడటం వల్ల జ్ఞాపకశక్తి నశిస్తుందన్నారు. దానివల్ల కంటిచూపు కూడా లోపం తలెత్తుతుందని విద్యార్థులకు తెలిపారు. మంచి పుస్తకాలు చదవడం వలన విద్యార్థులకు భవిష్యత్తులో ఐఏఎస్ ఐపీఎస్ పరీక్షలకు అవసరమైన ఎంతో సమాచారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ సి.సుబ్బారావు సుబ్బారావు,రోశయ్య,శ్రీనివాసులు గ్రంథాలయాల ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులు శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గోనుపల్లి నుంచి కోనకు బయలుదేరిన

శ్రీవార్ల ఉత్సవ మూర్తుల పల్లకీ ఉత్సవం

విశాలాంధ్ర - రాపూరు : పెంచలకోన క్షేత్రం లో జరుగుతున్న శ్రీవార్ల బ్ర హ్మోత్సవాలకు ఆదివారం గోను పల్లి, గోనుపల్లి గిరిజన వాడలు గోవింద, పెంచుల నామస్మరణలతో మారుమోగాయి. తప్పెట్లు, తాళాలు, నడుమ ఉభ య దేవేరులు అత్తారింటి నుంచి కోనకు పెంచలస్వామి గిరిజనవాడలో అంబరాన్నంటిన సంబరాలు నవ వధూవరులకు గిరిజనుల సారె ఉత్సవాల అనంతరం తిరిగి అత్తారింటికి 'బ్రహ్మోత్సవాలకు నేడు ధ్వజారోహణం. రులతో కలిసి పెంచల నృసింహుడు బ్రహ్మోత్సవాలు చేసుకునేందుకు అత్తారింటి నుంచి కోనకు పయనమయ్యారు. తొలుత గ్రామంలోని పెంచల ఆల యం నుంచి పల్లకిలో చెంచులక్ష్మి అమ్మవారి ఇంటికి (గిరిజనవాడ)కు చేరుకున్నారు. కొత్త అల్లుడి రాకతో గిరిజనవాడలో సంబరాలు అంబరాన్నంటాయి. ఇంటికి వచ్చిన అల్లుడికి గిరిజనులు తమ ఆచారం ప్రకారం పుట్టతేనె, ఇంజేటి గడ్డలు, నారె మొలతాడును. సా ఇచ్చారు. వాడలోని ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పందిళ్లు, ముగ్గులు వేసి వధూవరులకు ఘన స్వాగతం పలికారు. అత్తారింటికి చేరుకున్న నవవరుడిని(శ్రీవా రిని) చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు గిరిజనవాడకు చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ముత్తై దువుల వధూవరులను గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో దేవేరులతో కలిసి కొలువుదీరిన స్వామి గ్రామ శివారులోని గొల్లబోయి ఆలయానికి చేరుకుని తొలిదర్శనం గొల్ల బోయికి ఇచ్చారు.అనంతరం బోయలు పల్లకి మోసుకుంటూ ఆరు కి.మీ కాలినడకన కోనకు పయనమ య్యారు. డిప్యూటి కమిషనర్ కె విజయ సాగర్ బాబు, సూళ్లూరుపేట చెంగాళం దెవస్థాన అసిస్టెంట్ కమీషనర్ డబ్బుగుంట వేంకటేశ్వర్లు ప్రధాన అర్చకులు రామయ్యస్వామి, పెంచలయ్యస్వామి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగావా రంపాటు గోను పల్లివాసులు నియమనిష్ఠలతో మాంసాహారాలకు దూరంగా ఉంటారు. కాగా, పెంచల కోనలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక స్నపన తిరుమంజనం, విశేష పూజలు అంకురార్పణ పూజలు అర్చకులు పండితులు వెదమంత్రాల నడుమ జరిగాయి. ఉత్సవాలకు అంకురార్పణ పెంచలకోనలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి అంకురార్పతో ప్రారంభమ య్యాయి. ఆలయంలోని అలంకార మండపంలోప్రత్యేక యాగ శాలను ఏర్పాటు చేసి నిత్య హోమాలు చేశారు. అర్చకులు పుట్టమన్నును తీసుకొ చ్చి అందులో నవధాన్యాలు కలిపి కలశ పన చేసి అంకురార్పణకు శ్రీకారం చుట్టారు. ఎలాంటి ఆటంకాలు జరగకుండా దిగ్విజయంగా ఉత్స వాలు జరిగేందుకు ఈ కార్య క్రమా లను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం-యస్.పి. కె.ఆరీఫ్ హఫీజ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యమని నెల్లూరు జిల్లా ఎస్పీ కె.ఆరీఫ్ హాఫీజ్ తెలియజేశారు. యస్.పి. ఆదేశాల మేరకు నవాబ్ పేట, కావలి 1 టౌన్, కావలి 2 టౌన్, కావలి రూరల్, ఉదయగిరి, వింజమూరు పరిధిలలో కార్డన్ సర్చ్‌ను నెల్లూరు పోలీసులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సంబంధిత డిఎస్‌పి, సిఐ, ఎస్ఐ స్పెషల్ పార్టీలతో కలిపి ఆపరేషన్. నిర్వహించారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ ప్రధానపాత్ర పోషిస్తుందన్నారు. ఈ ఆపరే షన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకుంటామన్నారు. సరైన పత్రాలు లేని 64 బైకులు, 2ఆటోలు, 89 మద్యం బాటిల్స్ స్వాధీనం, పోలీసుల అదుపులో ఇద్దరు పాత నేరస్థులు గుర్తింపు.ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు, ఉపేక్షించేది లేదన్నారు. ఆయా పరిధిలోని గ్రామాలలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా నెల్లూరు పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.

ఘనంగా ఆది శంకర స్వర్ణోత్సవాలు

విశాలాంధ్ర-నెల్లూరు : ఆదిశంకర స్వర్ణోత్సవ వారోత్సవాలు రెండవ విశేషాలునెల్లూరు పొగతోట వద్ద గల ఆదిశంకర ధ్యాన మందిరంలో చక్రాల వారి ట్రస్ట్ ఆదిశంకర ధ్యాన మందిరం కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య సంస్మరణ వారోత్సవాల్లో ఆదివారం ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకార్చనలు పవని అనిల్ కుమార్ శర్మనిర్వహించారు. అనంతరం బ్రహ్మశ్రీ ఓరుగంటి శ్రీరామలాల శర్మ చతుస్సూత్రి భాష్యప్రవచనం కొనసాగించారు. నేడు అథాతో బ్రహ్మ జిజ్ఞాస అనెడి మహా వాక్యం విశ్లేషించారు. ఉపనిషత్తులలో కల వేదాంత విషయాలకు వాక్యార్థం లక్ష్యార్థం తెలిపేవి బ్రహ్మసూత్రములు అని తెలిపారు. శంకరాచార్యులు వారు వీటిని శారీరక మీమాంస సూత్రాలుగా పేర్కొన్నారని చెప్పారు. అధ్యాసను గురించి విస్తృతమైన వివరణ ఇచ్చారు దృక్ స్వరూపమైన చైతన్యా త్మకమైన బ్రహ్మయందు దృశ్య రూపమైన జడాత్మకమైన ప్రపంచా ధ్యాస కుదరదు అని ఆక్షేపించి లోకమందరికి అధ్యాస అనుభవము ఉన్నందు వలనను అధ్యాససామాగ్రి ఉన్నందువలనను అధ్యాస ను ఒప్పుకొనవలెనని సిద్ధాంతము చేసి అధ్యాస వలన సిద్ధించిన ప్రపంచము బ్రహ్మ జ్ఞానము వలన నివృత్తి అగునని వేదాంత సిద్ధాంతమును సమంజసముగా నిరూపించి నేటి ప్రవచనమునకు విరామం ఇచ్చారు తీర్థప్రసాదం అందజేశారు. సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభమైన దశశ్లోకి విచారః అనడి ఆధ్యాత్మిక ఉపన్యాసమును శర్మ తత్వమసి అనెడి వాక్యము నందు "త్వం"అనెడి పదమునకు అర్థమైన జీవుని అనేక రకాలుగా అనేక దర్శనంతో చెప్పారు. జైనులు విజ్ఞాన రూపమని కొంతమంది బౌద్ధులు శూన్యమని మరికొంత మంది బౌద్ధులు కర్త భోక్త అని వైయ్యేకులు కర్తకాకుండా భోక్తేనని సాంఖ్యాయులు ఇలా అనేక మతములవారు నినదించారు. వేదాంత పరంగా అందరికీ ఆమోద యోగ్యమైన పరిష్కారం చేశారన్నారు.నేటి కార్యక్రమంలో చక్రాల ఆనంద కుమార్ చెన్నై వాస్తవ్యులు తాడికొండ సీతారామ శర్మ డాక్టర్ పులి గుండ్ల లక్ష్మీ నరసింహ శాస్త్రి తంగిరాల నరసింహ కుమార్ పిశుపాటి సాయి కుమార్ బీ బీ కే సుందరరావు మల్లవరపు రాధా లక్ష్మీ అన్నవరం సత్య నారాయణ దంపతులు డాక్టర్ యన్ మధుసూదనరావు నాయుడు పొందూరు వెంక టేశ్వర ప్రసాద్ తొండపి శ్రీనివాసరావు సత్యనారాయణ తులసి దేవసేన మల్లవరపులక్ష్మీనరసింహారావు టీ లక్ష్మీనారాయణ చక్రాల వెంకటలక్ష్మి నరసింహం తంగిరాల శ్రీకాంత్ శర్మ కప్పుర్ గిరిజా లక్ష్మి గన్నవరం ప్రభాకర్ టేకూరు రాజేంద్ర కుమార్ శర్మ పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో భూమి, సామాజిక సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : ప్రజా సేవకుడు,పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్. పుచ్చలపల్లి. సుందరయ్య ఆశయాల స్ఫూర్తితో భూమి, సామా జిక సమస్యలపై పోరాడాలని సీఐ టీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పేర్కొన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సీపీఎం, అఖిల భారత వ్యవస్థాపక కార్యదర్శి పుచ్చలపల్లి. సుందరయ్య 39 వ వర్ధంతి సందర్భంగా వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం ఎస్.సి కాలనీ వద్ద సీఐటీయూ జెండాను జీవీబీ కుమార్ ఆవిష్కరించారు. సుందరయ్యకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీవీబీ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్. సుందరయ్య తాను భూస్వామ్య కుటుంబం లో పుట్టినా తన జీవితాంతం పేదప్రజల అభ్యున్నతి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. తన గ్రామంలోనే అంటరానితనానికి వ్యతిరేకంగా సహపంక్తి బోజనాలను ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా,ఎంపీగా ఉన్న కాలంలో చాలా నిరాడంబరంగా సైకిల్ మీదే వెళ్లేవాడని, ప్రజా సమస్యలపై స్పష్టంగా చర్చించే వారిని, పరిష్కారానికి కృషి చేసే వారిని గుర్తు చేశారు. నేటిరాజకీయాలలో స్వార్థం పెరిగి, విలువలు తరిగి పోతున్న తరుణంలో పుచ్చలపల్లి. సుందరయ్య స్ఫూర్తి నేటి యువతకి ఆదర్శం కావాలని కోరారు. వలేటివారిపాలెం మండలంలో సుందరయ్య స్ఫూర్తితో భూమి, సామాజిక సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు నిర్మించాలని కోరారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు వలేటివారిపాలెం మండల నాయకులు సాధు చెన్నకేశవులు, మిట్టనొసల. సుభాను, నెలకూరి.వెంకటేశ్వర్లు, మంగి.జక్రయ్య, మల్లెల. అంకయ్య,మంగి. దానయ్య, డేవిడ్,ప్రగడ. రామాంజయ్య, ప్రభాకర్, ప్రకాష్,సామియేలు,యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆనకట్టలో పురిటి బిడ్డ మృతదేహం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణం లోని ఆనకట్టలో పురిటి బిడ్డ మృతదేహం దారుణ ఘటన ఆదివారం వెలుగు చూసింది. స్థానికుల వివరాలు ఉదయం వాకింగ్ వెళ్లిన వారు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది పసిగందు మృతదేహాన్ని బయటకు తీసి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డెలివరీ సమయంలో బిడ్డ చనిపోవడంతో పడేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ ఐ వివరణ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని పోస్టుమార్టం ఆధారంగా కేసు నమోదు చేస్తామని పూర్తి సమాచారం కోసం విచారణ చేపడుతున్నామన్నారు.

అన్న సత్ర భవనానికి విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు కనిగిరి రోడ్ లో ఉన్న అయ్యప్ప స్వామి గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనముకు కందుకూరు వాస్తవ్యులు దామా.వెంకటేశ్వర్లు, రమాదేవి అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ.50,000 విరాళం అందించారు.ఈకార్యక్రమంలో శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు.కెయస్.వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల.వెంకట నరసింహ నల్లబోతుల.మురళి, మాదాలవెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, దాసరి.శ్రీనివాసులు, ఉన్నం.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపిన అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర-నెల్లూరు:నెల్లూరు నగరంలోని మూలాపేటలో గల నూరుల్ హుదా అరబిక్ కాలేజ్ నందు దువా చేసి హజ్ యాత్రికులకు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ శుభాకాంక్షలు తెలియచేశారు. హజ్ యాత్రకు వెళ్ళే ముస్లిం సోదరులంతా క్షేమంగా తమ ప్రయాణాన్ని పూర్తి చేసుకుని తిరిగి రావాలని ఆకాంక్షించారు. హజ్ యాత్రకు వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

విస్తృతంగా కార్బన్ సెర్చ్ ఆపరేషన్

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లా ఎస్పీ ఆదేశాలతో నెల్లూరు రూరల్ డిఎస్పి ఆదేశాల మేరకు ఆదివారం రాంబాబు,అజయ్ కుమార్ మనుబోలు మండలం బీసీ కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించచారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా రానున్న ఎన్నికల కౌంటింగ్ ను దృష్టిలో పెట్టుకొని అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సరే, అనుమానస్పద వాహనాలు, కొత్త వ్యక్తులు, అనుమానస్పద వస్తువులు, లిక్కర్ బాటిల్స్, ఇతర ఎలాంటివి అవాంఛనీయ సంఘటన లేకుండా ఉండేందుకు మనుబోలు టౌన్ బీసీ కాలనీలో సోదాలు చేపట్టారు.

సుందరయ్య 39వ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నెల్లూరు జిల్లాలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా నెల్లూరులోని సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని అలాగాని పాడులో జన్మించిన పుచ్చలపల్లి సుందరయ్య పేద ప్రజల కోసం, తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తులు. నెల్లూరు జిల్లాలో జన్మించిన ఆయన భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమాన్ని విస్తరింప చేశాడన్నారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ గోపాల్, మోహన్ రావు, దయాకర్ సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్‌లో పలు వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర - కావలి : ఒకటవ పట్టణ, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆదివారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఒకటవ పట్టణ సీఐ రాజేష్ ఆధ్వర్యంలో ఇస్లాం పేట లో చేపట్టిన కార్యక్రమంలో సరైన పత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే రెండు చాకులు, రెండు కత్తులు, ఒక గొడ్డలి స్వాధీనం చేసుకున్నారు. రెండవ పట్టణ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైకుంఠపురంలో చేపట్టిన కార్యక్రమంలో సరైన పత్రాలు లేని 9 బైకులు గుర్తించారు. ఈ సందర్భంగా సీఐ లు మాట్లాడుతూ జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు కార్డన్ సర్చ్ నిర్వహించడమైనదన్నారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి ఈ కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, వారి సిబ్బంది, స్పెషల్ పార్టీ పాల్గొన్నారు..

ఉదయగిరిలో ద్విచక్ర వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

స్థానిక పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్ ఆదివారం తెల్లవారుజామున నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి తమ సిబ్బందితో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. పట్టణంలోని ఇందిరానగర్, ఎస్సీ కాలనీ, సినిమా హాలు వీధి పలు ప్రాంతాల్లో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. సీఐ, నలుగురు ఎస్ఐలు, 40 మంది సిబ్బందితో తెల్లవారుజామున ప్రతి ఇంటికి తిరిగారు సరైన ధ్రువపత్రాలు చూపనవి, అనుమానస్పదంగా ఉన్న వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఘనంగా సుందరయ్య వర్ధంతి సభలు

విశాలాంధ్ర-గుడ్లూరు : గుడ్లూరు మండలంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభలు ఘనంగా నిర్వహించారు. యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చేవూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆ గ్రామ దళిత యువకులు ఎర్రజెండా ఎగరవేసి కామ్రే డ్ సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం జెండా ఎగురవేశారు.చేవూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో చేవూరు గ్రామంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సిపిఎం జెండాను దళిత యువకులు ఎగురవేసి సుందరయ్య వార సత్వాన్ని నిలబెడతామని ప్రతిజ్ఞ చేశారు. సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జీ వెంకటేశ్వర్లు, సిపిఎం మండల నాయకులు నూతల పాటి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ పార్టీ కార్యదర్శి ఇరువురి బ్రహ్మయ్య, గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు, కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దుగ్గిరా ల వెంకటేశ్వర్లు మాట్లాడారు. కామ్రేడ్స్ సుందరయ్య ఒక ధనిక భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ, కార్మిక వర్గ దృక్పథంతో, నిరంతరం శ్రమజీవుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తన చిన్న తరము నుండి అసమానతలకు వ్యతిరేకంగా కుల వివక్షకు వ్యతిరేకంగా తన కుటుంబం నుండి పోరాటం ప్రారంభించిన వ్యక్తిని నాయకులు అన్నారు. పిల్లలు పుడితే ఎక్కడ స్వార్థం వస్తుందని, లీలమ్మ గారితో మాట్లాడి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న త్యాగజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధన్నాసి పిచ్చయ్య, చేవూరి రాజగోపాల్, జి భాస్కర్, సంపత్, చేవూరి సుబ్బారావు, వాదినాల నాగార్జున, మహేష్, కృపయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు మండల కేంద్రంలో

గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం జెండాను సీనియర్ నాయకులు దామా కృష్ణయ్య ఎగురవేశారు ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, సిఐటీయు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య గారు 19 36 సంవత్సరంలో అలగాని పాడు గ్రామంలో, మొట్ట మొదటిసారి వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి, భూమి కూలి పోరాటాలు చేసి పేదలకు అండగా నిలిచాడు. దేశవ్యాప్త వ్యవసాయ కార్మిక సంఘం ఎదగటానికి తోడ్పడ్డారు. తన 17 ఏట స్వాతంత్ర పోరాటంలో పాల్గొని అరెస్టయ్యారు. కుల మతాలు ఉండకూడదు అని, సుందర్ రామిరెడ్డి అనే పేరును తొలగించుకొని సుందరయ్యగా పిలవబడ్డాడు. ఐదు సంవత్సరాలు పార్లమెంట్ సభ్యుడిగా 17 సంవత్సరాలు శాసనసభ్యుడుగా ఈ దేశ ఈ రాష్ట్ర ప్రజల కోసం ఆ వేదికలను ఉపయోగించుకొని ప్రజలకు సేవ చేశాడు. చాలా నిరాడంబర జీవి పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లేవారు. సమస్యలపై అధ్యయనం చేసి, అసెంబ్లీలో ప్రజల వానిని వినిపించేవాడు. సాయుధ తెలంగాణ పోరాటంలో పాల్గొని నాయకత్వం వహించి, 10 లక్షలు ఎకరాలు భూమిని పంచిపెట్టి నాలుగువేల గ్రామాలను విముక్తి చేయడంలో కీలకపాత్ర వహించారు. కమ్యూనిస్టు పార్టీ ప్రతి మనిషికి తిండి బట్ట ఇల్లు విద్య వైద్యం కోసం అహర్నిశలు పోరాటం చేస్తుందని ఈ అవసరాలు తీరాలంటే కమ్యూనిస్టు పార్టీ వల్ల మాత్రమే సాధ్యం అని నమ్మి కడవరకు కమ్యూనిస్టుగా నిలిచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్స్ సుందరయ్య అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం నేటితరం యువత ముందుకు రావాలని నాయకులు పిలిచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కొట్టే వెంకయ్య ఎస్.కె పద్మజా ఐద్వా మండల కార్యదర్శి సుంకర విజయలక్ష్మి డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జి స్టాలిన్ సిపిఎం నాయకులు ఎం వెంకటేశ్వర్లు వర్ధినేని సిద్దయ్య బీరకాయల వెంకటేశ్వరరావు సన్యాసి బాలకోటయ్య ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేష్ జేమ్స్ కెవిపిఎస్ నాయకులు సవలం చెన్నయ్య సిపిఎం నాయకులు ఎస్కే ఖాదర్బాషా కొమరగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర సూరీడు సుందరయ్యకు ఘననివాళి

విశాలాంధ్ర-బిట్రగుంట: చరిత్రపుటల్లో ఎర్రసూరీడుగావెలుగొందిన నిడారం బరుడు నిస్వార్ధ సేవకుడైన పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఆదివారం బోగోలులో ఘనంగా నిర్వహించారు విశ్వనాథరావుపేటలోని కామ్రేడ్ కె ఎల్ నరసింహం భవనంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాట్లాడుతూ సుందరయ్య స్వాతంత్ర్య సమరయోధుడని కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ నిజాం పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించాడని చట్టసభలకు సైతం సైకిల్ పై వెళ్లిన నిరాడంబరుడు అన్నారు పై కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.కె రెహనా బేగం తుమ్మల వెంకయ్య బాదుల్లా రామ్ తుల్లా చిన్న కొండయ్య ఎల్లయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యంలో బిట్రగుంట వైద్యులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-బిట్రగుంట : రైల్వే క్రీడా మైదానంలో ఆదివారం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్పర్జన్ రాజు ఆధ్వర్యంలో బిట్రగుంటకు చెంది ఉండి వివిధ ప్రాంతాలలో సేవలందిస్తున్న 16 మంది వైద్యులను ఘనంగా సన్మానించారు. వైద్యులందరూ వాకర్స్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండడంతో పాటు స్వచ్ఛంద సేవకులుగా అవసరాన్ని బట్టి పేదలకు ఉచిత వైద్యం అందిస్తూ ఎన్నో పర్యాయాలు వైద్య శిబిరాలు బ్లడ్ క్యాంపులు నిర్వహించారు. వీరి సేవలను గుర్తించి వాకర్స్ అసోసియేషన్ తరపున ఉడతా భక్తిగా చిరు సత్కారం చేశామన్నారు. తమ అభ్యర్థనను మన్నించి దూర ప్రాంతాల నుండి కూడా వచ్చిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు పై కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన మండలంలోని వైద్యులతో పాటు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కప్పరాళ్ల తిప్పలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కప్పరాళ్లతిప్పలో ఆదివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎన్నికల అనంతరం రాజకీయ పార్టీలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా చర్యలు చేపట్టడంలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పద వస్తువులేమీ దొరకలేదని సరైన ధ్రువపత్రాలు లేని ఏడు మోటారు బైకులను స్వాధీన పరచుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు దగదర్తి ఎస్సై మర్రి నాయుడు అల్లూరు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి బిట్రగుంట పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జెండా రెపరెపలాడుటలో..

ఆ సామాజిక వర్గం కృషి అనిర్వచనీయం

విశాలాంధ్ర - కావలి : టీడీపీ జెండా కావలి లో రెపరెపలాడుటలో కమ్మ వారి కృషి అనిర్వచనీయమని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో కమ్మ సోదరులు ఆదివారం కావ్య క్రిష్ణారెడ్డిని వారి నివాసంలో కలిశారు. శాలువా, బొకేలతో ఆయనను సత్కరించారు. అనంతరం కమ్మవారి సేవా సమితి నాయకులు మాట్లాడుతూ కావ్య క్రిష్ణారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందబోతున్నారని తెలిపారు. కావలి లోని అరాచక పాలన పోయి ప్రశాంత కావలి రాబోతుందన్నారు. కావలిలో రౌడీయిజాన్ని అణిచివేసి కావలిని ప్రశాంతంగా ఉంచడం జరుగుతుందన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం జెండా తమదిగా భావించి నిద్రాహారాలు మాని, కావలిలో తెలుగుదేశం పార్టీకి పట్టం గట్టి చంద్రబాబుకు కావలిని కానుకగా ఇవ్వబోతున్న కమ్మ సోదరసోదరీమణులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. రాజకీయ, అధికార పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. ఏళ్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తానని అన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కల్మషం లేకుండా, నిజాయితీగా ఐక్యత తో మనం కష్టపడి పనిచేసి కావలి లో కావ్య క్రిష్ణారెడ్డి ని గెలిపిస్తున్నామని, చిన్న చిన్న విషయాలు పక్కన పెట్టి కావ్య విజయానికి దోహదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు.

సాగరంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుక కార్యక్రమాన్ని ఆదివారం సిపిఎం స్థానిక మండలకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లాకమిటి సభ్యులు మంగలపుల్లయ్య హాజరయ్యారు. తొలుతగా సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, వేము పెంచలయ్య కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లాకమిటి సభ్యులు మంగలపుల్లయ్య మాట్లాడుతూ నేటి రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు కామ్రేడ్ సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సుందరయ్య తన జీవితాన్ని సిపిఎంకి, ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో సిపిఎంఏర్పాటు చేసి కామ్రేడ్ సుందరయ్య తొలి సిపిఎం జాతీయకార్యదర్శిగా ఉన్నారన్నారు. తన యావాదాస్తిని పేదప్రజలకు ఇచ్చేసిన త్యాగమూర్తని కొనియాడారు. సుందరయ్య స్ఫూర్తితో దేశంలో మతతత్వాన్ని వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గాడి సుధాకర్ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు మజ్జిగ పంచారు ఈ కార్యక్రమంలో సిపిఎం అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్,సత్తార్, జక్రయ్య, ఫక్రూస, బాలేష్ మరియు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

పత్రికల్లో వార్తలపై విద్యార్ధులకు ధనమ్మ అవగాహన

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని గ్రంథాలయ అధికారిని జే ధనమ్మ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు దినప త్రికలు, వార్త పత్రికలు, పక్ష పత్రికలు, వార పత్రికలు, నెల పత్రిక లు వాటిల్లో వచ్చే వ్యాసాలు గూర్చి వార్తల గూర్చి విద్యార్ధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు కే వెంక టేశ్వర్లు పాఠకులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాలలో గ్రామీణ వైద్యుల ఉచిత వైద్యశిబిరం-డాక్టర్ కందుకూరు బ్రదర్స్

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో ఈనెల 19 వతేది నుండి 25 వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తుల అరోగ్య సంరక్షణ కు గత 30 సంవత్సరంల నుండి రాపూరు స్థానికు లైన డాక్టర్లు కందుకూరు బ్రదర్స్ డాక్టర్ కందుకూరు చంద్రశేఖర్,డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబులు వారి తల్లిదండ్రులైన కీర్తిశేషులు డాక్టర్ కందుకూరు కృష్ణయ్య,రామసుబ్బమ్మల జ్ఞాపకార్థం ఈ నెల 20 తేది నుండి 23 తె దివరకు కార్పొరేట్ డాక్టర్ చె కందుకూరు గ్రామిణ వైద్యుల మేగా ఉచి త వైద్యశిబిరంలో ఉచితంగా పరీక్ష లు ఉచితంగా మందులు,ఓఆర్ఎస్ పానీయ ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. గత 30 సంవత్సరాల నుండి బ్రహ్మోత్స వాలలో ఉచిత వైద్యశిబిరం- మందులు భక్తులకు ఉచిత వైద్యశేవలం దిస్తున్నామనిడాక్టర్లు కందుకూరు బ్రదర్స్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మస్తాన్ బాబు తెలియజేసారు.

రాపూరు గ్రామ దేవత రాపూరమ్మకు ఘనంగా నెల పొంగళ్ళు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ కు గతనెల 19, 20,21తేదులలో జాతర (కోలుపు) వైభవంగా జరిగింది.జాతర జరిగి నెలైంది. ఆదివారం నెల అయినందున రాపూరమ్మకు ప్రత్యేక పూజలు నెల పొంగళ్ళు మహిళలు రాపూరమ్మ దేవాలయంలో మొక్కు లు తీర్చుకున్నారు. పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ కోర్కెలు తీర్చ మని మొక్కు లు మొక్కు కోని అమ్మవారి తీర్దం ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

వైభవంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర - మనుబోలు : మనుబోలు గ్రామంలో వెలసి ఉన్న విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజలు అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమాన్ చారులు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామికి వేకోశమున సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం పంచామృత అభిషేకాలను వేదమంత్రాలతో, సాంప్రదాయ పద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని టెంకాయలు కొట్టి తమ మొక్కలను తీర్చుకున్నారు. మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన ప్రసాదములను ఉబయ దాతలు దండు చంద్రశేఖర్ రెడ్డి-రాజేశ్వరమ్మ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్య నిర్వాహకులుగా పెనుగొండ సుధాకర్, చల్లశ్రీధర్, కాంద్ర భాను శివమ్మ, సుజనమ్మ, పెంచలమ్మ తదితరులు వ్యవహరించారు.

నేటి నుంచి రైతు భరోసా కేంద్రాల్లో అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలలో వున్న రైతు భరోసా కేంద్రాలలో తేదీ20/5/24 నుండి 28/5/24 వరకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి , సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడకం మీద - భూసార పరిరక్షణకు రైతులకు అవగాహన సదస్సులు ' పి ఎం ప్రణం ' ప్రోగ్రామ్ ను తేది 20/5/24 నుండి 28/5/24 వరకు క్రింద తెలియపరచిన విధంగా ఉంటుంది అని మండల వ్యవసాయాధికారి వి. రాము తెలియజేశారు ,20/5/24 మాచవరం, మోపాడు 21/5/24 కొండముడుసుపాలెం, కంచరగుంట 22/5/24 కోవూరు, పందలపాడు 23/5/24 విక్కిరాలపేట, కొండి కందుకూరు 24/5/24 మహాదేవపురం, పలుకూరు 25/5/24 ఆనందపురం, ఓగురు 27/5/24 పాలూరు, వెంకటాద్రిపాలెం 28/5/24 జి. మేకపాడు గ్రామాలలో ఉదయం 10 గం..11.30 గం లకు వుంటుందని , ఈ ప్రోగ్రాం లో శాస్త్రవేత్తలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , జిల్లా వనరుల కేంద్రం అధికారులు పాల్గొంటారని,, కావున రైతులందరూ హాజరయ్యి ప్రోగ్రాం విజయవంతం చేయాలని కందుకూరు మండల వ్యవసాయాధికారి వి. రాము తెలియజేశారు.

ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రంలోని సిపిఎం భవనంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సిపిఎం నాయకులు, ఐద్వా,సిఐటియు నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మూలి వెంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, షేక్ ఇమామ్ ఖాసిం, సిపిఎం సీనియర్ నాయకులు సూర్యనారాయణ, ఖాజా రసూల్, ఖాజావలి, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల మర్రిపాడు శాఖ సభ్యులు సయ్యద్ ఖాసింబి, షేక్ మున్ని, సిపిఎం కార్యకర్తలుఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జేవివి ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణ పరిధిలోని వివిధ యాజమాన్యాలలోని 11 ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ ఎస్.మనోహర్ బాబు, డాక్టర్ పివి శివప్రసాద్ చేతుల మీదుగా ఆదివారం నగదు, ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. అదే విధంగా ఈ 11 పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన కావలి జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ ను కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక శాలువా తో సత్కరించి ఒక పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ మనోహర్ బాబు, డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ విద్యార్థులను ప్రోత్సహించుటకు ఇటువంటి బహుమతి ప్రధానం చేయడం మంచి శుభపరిణామమని అన్నారు. కావలి పట్టణంలో జన విజ్ఞాన వేదిక కొనసాగిస్తున్న ఉచిత గుడ్డ సంచులు పంపిణీ కార్యక్రమం, పట్టణ మరియు జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులు, ఉచిత మజ్జిగ పంపిణీ మొదలగు కార్యక్రమాలలో డాక్టర్లను భాగస్వామి చేయడం సమాజం పట్ల మా బాధ్యతను పెంచినట్లు భావిస్తున్నామని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో జన విజ్ఞాన వేదిక కొనసాగించు కార్యక్రమాల్లో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్లు తమ అమూల్యమైన, విలువైన సమయాన్ని వెచ్చించి మా కార్యక్రమానికి రావడం చాలా అభినందనీయమని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు ఇంకా మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, జిల్లా కార్యదర్శి జి.కళ్యాణి ఉపాధ్యక్షులు సి.కల్లయ్య, సంయుక్త కార్యదర్శులు సిహెచ్ శారద, షేక్ ఖాదర్ భాష, కార్యవర్గ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద్ రావు, మండవ వెంకట రమణయ్య, షేక్ జమీర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ఆదివారం ఘనంగా జరిగింది మొదటిగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు వక్తులు మాట్లాడుతూ కుల నిర్మూలన వ్యవస్థను రూపుమాపి తాగునీరు బావి వద్దకు ప్రవేశం లేని వారి దాహార్తిని తీర్చిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని వక్తలు పేర్కొన్నారు. ప్రజల మీద ప్రేమను కోల్పోకుండా సంతానం లేకుండా రెడ్డి కులం ప్రజలకు అడ్డుంటుందని సుందరయ్య అని పిలిపించుకుంటు ప్రజలకు సేవలందించేందుకు సిద్ధపడిన వ్యక్తి అని అంతేకాకుండా తన తమ్ముడైన రామచంద్రారెడ్డి నీ ప్రజలకు వైద్యం అందించేందుకు డాక్టర్ ను చేయించి నెల్లూరులోని రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలను నిర్మించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఓ విప్లవీరుడుగా ఐదు సంవత్సరాల తెలంగాణ సాయుధ పోరాటంలో విజయాన్ని జయించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహానీయుడని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి వర్ధంతిని ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఆయన ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు అన్నారు. కార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఫరుద్దీన్ అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ షేక్ దస్తగిరి అహ్మద్ రామిరెడ్డి ఎంపీటీసీ కాకు విజయ యుటిఎఫ్ నాయకులు రంతుజాన్ని మున్న అంగన్వాడి నాయకురాలు ప్రమీల ఆటో యూనియన్ కర్షక పలు ప్రజా సంఘ నాయకులు మండల కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో వడ్డిరాజుల ఆశ్రమానికి దీపపు కుందిలు వితరణ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం బ్రహ్మోత్సవాల సందర్భంగా గొల్లబొయిన స్వామి దేవాలయం సమీపంలో వున్న వడ్డి రాజుల అశ్రమానికి ఏపూరుకు చెందిన రేవూరు పెంచలరామ్, రేవూరు వరబాబులు దీపపుకుందిలను ఆశ్రమానికి విరాళంగా అందజేశారు.

నిరుపేదలకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదన్ రావు 57వ జన్మదినం సందర్భంగా బొందికాయల గోపాల్ సహకారంతో ఆదివారం కావేరిగుంట గిరిజన కాలనీలో పేదలకు భోజనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రవీణ్ మాట్లాడుతూ అపద్బాందవ సేవా ట్రస్ట్ ద్వారా మధుసూదన్ రావు ప్రతిరోజు కొంత మందికి అన్నదానం చేస్తున్నారని అన్నారు. కనీసం ఒక పేదవానికి అయిన భోజనం పెట్టాలి అనే సంకల్పం నాకు బాగా నచ్చినదని, ప్రతిరోజు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తగురీతిలో సహాయ, సహకారములు అందించాలి అనే దృక్పథంతో సేవలు అందిస్తున్నారని, చాలా సంతోషకరమైన విషయమన్నారు. పేదల ఆకలిని కష్టాలు తెలిసిన దామ మధుసూదన్ రావు మరెన్నో పుట్టినరోజులు సుఖ సంతోషాలతో, ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద, టైం టు హెల్ప్ రమేష్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆ విద్యుత్ స్తంభాలతో ప్రాణాలకు ముప్పు



విశాలాంధ్ర-వలేటివారిపాలెం : తలపై నిప్పులకొలిమి పెట్టుకొని జీవిస్తున్నారు అయ్యవారిపల్లి ప్రజలు. ఏ క్షణం ఏ ప్రమాదం ముచుకొస్తుందో తెలియక బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. తమ పాలిట యమపాశాలుగా మారిన11కె.వి. విద్యుత్ తీగలతో సహ వాసం చేస్తున్నారు. తీగలను తొలగించాలని అధికారులకు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకోవట్లేదని వాపోతున్నారు. వేసవికాలంలో అల్లుమినియం తీగలుసాగి మరింత క్రిందకు వెలుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. తమను దీర్ఘకాలంగా వేధిస్తున్న ఈ 11కె.వి. విద్యుత్ లైనును జనవాసాలనుంచి దూరంగ తరించాలని అయ్యవారిపల్లి ప్రజలు అధికారులను కోరుతున్నారు